## కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క



16లో..

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 22, అక్టోబర్ 2024 16 పేజీలు

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి





2 లో..

### జిల్లా ఎస్పీ డా.శబరీష్

ములుగు జిల్లా క్రైమ్, ప్రభాతవార్త: సోమవారం ములుగు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటుచేసిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే" సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్ విచ్చేసి విధినిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... విధి నిర్వహణలో ప్రాణ త్యాగాలు చేసిన అమరుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నానని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులు ఎప్పటికీ మన హృదయంలో నిలిచిపోతారని, వారి త్యాగాలు మరువలేనివని, మనందరం వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలబడాలని పోలీస్ శాఖ తరపున వారి సమస్యలు తీర్చడంలో ముందుంటానని తెలియచేసారు.

### ఆసుపత్రిలో నిర్లక్ష్యం వహించిన వారిపై

# గ్రీవెన్స్‌లో ఫిర్యాదు..



వార్త ఎఫెక్ట్

### విచారణకు కలెక్టర్ ఆదేశాలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : నిర్లక్ష్యానికి చిరునామాగా మారిన జనగామ మాతా శిశు ఆరోగ్యకేంద్రంలో వైద్య పరీక్షలకు శాంపీల్స్ తీసుకుని ప్రజలకు నరకం చూపిస్తూ రోజుల తరబడి ఆస్పత్రి చుట్టూ తిప్పించుకుంటున్న సంఘటనపట్ల బాధితులు మొదట "వార్త" జాతీయ దినపత్రికను ఆశ్రయించగా ఆదివారం "నిర్లక్ష్యానికి చిరునామా జనగామ మాతా శిశు ఆరోగ్యకేంద్రం" అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఇదేవిషయమై సోమవారం బాధితులు గంగరబోయిన మహేందర్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణీలో ఆస్పత్రిలో జరిగిన తీరుపట్ల వివరించి ఆస్పత్రిలో నిర్లక్ష్యం వహిస్తున్న వారందరిపై విచారణ జరిపి శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా డీఎం ఆండ్ హెచ్ఓను పిలిచి సంఘటనపట్ల విచారణ జరిపి పూర్తి వివరాలు తెలియచేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

2వ పేజీలో...

### రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే

# ప్రభుత్వ ధ్యేయం...

హన్మకొండ బ్యూరో , ప్రభాతవార్త : రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ తెలిపారు. వరంగల్‌లోని ఏనుమాముల మార్కెట్ యార్డ్‌లో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండాసురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్...



16లో..

ప్రతి బస్తా కొనుగోలు చేస్తాం..

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కొండ సురేఖ

# చినుకు పడితే చిత్తడే



కుంటను తలపించేలా జయ్యారం స్కూల్ ఆవరణం

వర్షం పడితే నరకయాతన అనుభవిస్తున్న

ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు

మహబూబాబాద్,ప్రభాతవార్త: చినుకు పడితే ఆ స్కూల్ ఆవరణమంతా చిత్తడిగా మారుతుంది. కొంచెం వర్షం పడ్డా పాఠశాల ఆవరణం మొత్తం కుంటను తలపిస్తుంది. వర్షం వచ్చిన రోజు నుండి వారం రోజుల వరకు ఉపాధ్యాయబృందం, విద్యార్థిని విద్యార్థులు నీటిలో నడుస్తూ నరకయాతన అనుభవిస్తున్నారు. జయ్యారం పాఠశాల ఏ అధికారి, ప్రజాప్రతినిధికి ఎందుకు కనబడడం లేదని ఈ పాఠశాలపై ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామ పెద్దలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

2 లో..

# పల్లె రోడ్లకు ప్రగతి సిరులు..!

**తాడ్వాయి, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** పాలకుల గ్రామాల్లో రోడ్లను ప్రగతి సిరులు సంతరించుకుంటున్నాయి. ప్రభుత్వం ఇందకు కావాల్సిన మార్గదర్శకాలను అధికారులకు ఆదేశించారు. ఈ క్రమంలో పంచాయతీరాజ్‌శాఖ ద్వారా మంజూరైన ఈ రోడ్లకు అధికారులు దగ్గర ఉండి పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌లకు విషయాన్ని తెలిపారు. తాడ్వాయి మండలం, కాటాపురం క్రాస్ నుండి ఎస్సీ కాలనీ మూల మలుపు వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. దీంతో గ్రామస్తులకు రోడ్డు సమస్య తొలగిపోతుంది. గతంలో ఉన్న రోడ్డు గుంతలు పడి రాళ్లు తేలి అధ్వానంగా మారింది. కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రజలకు దోహదపడుతుంది. ఇదిలా ఉండగా, ముస్లీం కాలనీ క్రాస్ నుండి భూపతిపురంలోని పాఠశాల వరకు బీటి రోడ్డు మంజూరు అయితే దీనికి మంత్రి శంకుస్థాపన చేశారు. గతంలో పదేళ్ల క్రిందట ఈ గ్రామానికి బీటి రోడ్డు వేయడం జరిగింది. పనులు నాణ్యత లేక గుంతలు పడి దమ్ము చక్రాలు ఈ రోడ్డు గుండా పోవడంతో పూర్తిగా వాహనాలు నడలేకపోతున్నాయి. ఈ గ్రామానికి కూడా బీటి రోడ్డు నిర్మిస్తున్నారు. ఇదిలా ఉండగా, కాటాపురం క్రాస్ నుండి పాకరేవు మడుగు మీదుగా పంబాపూర్ వరకు బీటి రోడ్డును నిర్మించనున్నారు. కాటాపురం క్రాస్ నుండి దామరవాయి క్రాస్ వరకు చర్చి వద్ద బీటి రోడ్డు, మరియు మిగతా బిట్‌ను నిర్మించనున్నారు. పంబాపూర్ రోడ్డు నిర్మిస్తే చింతలగుంపు, జగ్గారం, పంబాపురం గ్రామాలకు సౌకర్యం కలుగుతుంది. ఈ రోడ్ల పనులకు పంచాయతీ రాజ్ మరియు స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను చపట్టిందన్నారు. పల్లెల్లో రోడ్లు నిర్మించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందన్నారు. స్థానికులకు వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రోడ్ల పనులు నాణ్యతగా ఉండాలని నాయకులు, కార్యకర్తలు కలిసి మెలసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ మృధిరాజ్, కాటాపురం మాజీ సర్పంచ్ ఎండి ముజాఫర్, పాక సాంబయ్య, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్, పాక రాజేందర్, రంగన బోయిన జగన్, బండారు చంద్రయ్య, కాటాపురం మాజీ సర్పంచ్ ఎ ల్. నర్సయ్య, పులి నర్సయ్య, మద్దూరి రాములు , పులి రవి, ఇనుకొట్టు సత్యం, జిల్లా కాంగ్రెస్ మహిళా ప్రెసిడెంట్ రేగా కళ్యాణి, తడక రవీందర్, కుసుమ వెంకటేశ్వర్లు, మర్రి నరేష్, చిరంజీవి, తోట నగేష్, కొండాయి నర్సింహులు, ఎండి ఖలీల్, సర్దాముస్సేన్, మోరె భిక్షపతి, ముక్తి రామస్వామి, మద్దూరు రాజు, ఆనందం, బాగి నర్సింహులు పాల్గొన్నారు.

**పోలీసు అధికారుల పటిష్ట భద్రత :**

ములుగు డిఎస్పి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు మంత్రి సీతక్క రాకను ఉద్దేశించి పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టారు. పస్ర నుండి తాడ్వాయివరకు, తాడ్వాయి నుండి కాటాపురం వరకు మధ్యలో అడవి ఉండటం వల్ల చెట్టుకొకకు, పుట్టకొకరు పోలీస్ బలగాలు మోహరించాయి. పస్ర సీఐ రవీందర్, తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, తాడ్వాయి స్టేషన్ సిబ్బంది సాంబయ్య, పూజారి రమేష్, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**తాడ్వాయిలో మహిళలకు చెక్కుల పంపిణీ :**

మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర్ టిఎస్ చేతుల మీదుగా మహిలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. మండల పరిధిరలోని వివిధ గ్రామాల నుండి 200 మంది వరకు మహిళలు పాల్గొన్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ములుగు డిఎస్పి రవీందర్‌ల చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ములుగు జిల్లాలోనే పెద్ద మొత్తంలో చెక్కులు రావడం తాడ్వాయి మండలంలోని మహిళలందరూ హర్షం వ్యక్తం చేశారు. మంత్రి సీతక్క కృషితోనే ఈ చెక్కులు రావడం జరిగిందని మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్కక్రమంలో తహసీల్దార్ తోట రవీంధర్, శెట్టిపల్లి రాము, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఆసత్రిలో నిర్లక్ష్యం వహించిన వారిపై

# గ్రీవెన్స్‌లో ఫిర్యాదు...

మొదటిపేజీ తరువాయి

బాధితుడు గంగరబోయిన మహేందర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి..

**అసలేం జరిగింది...:**

బచ్చన్నపేట మండలం గోపాల్‌నగర్ గ్రామానికి చెందిన గంగరబోయిన మహేందర్ తమ పాప సిరి ఆరోగ్య సమస్య ఉన్నందున ఈనెల 14వ తేదీన జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సకోసం వెళ్లి ఓపీ చీటీ రాయించుకొని 126రూమ్‌నెంబర్‌లో ఉన్న డ్యూటీ డాక్టర్ జనరల్ సర్జన్‌ను సంప్రదించినట్లు తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ రక్తపరీక్షలురాసి మరుసటి రోజు 15వ తేదీన ఉదయం చంపక్‌హిల్స్‌లోని మాతా శిశుమందిర్ ఆస్పత్రిలో రక్తపరీక్షలకు బ్లడ్‌శాంపిల్స్ సేకరించి అదేరోజు రిపోర్టు మీ మొబైల్‌కు మెసేజ్ పంపించడం జరుగుతుందని, ఇక మీరు ఇంటికి వెళ్లవచ్చునని చెప్పడంతో డాక్టర్ సలహా మేరకు ఇంటికి వచ్చినట్లు బాధితులు తెలిపారు. కాగా, అదేరోజు మధ్యరాత్రి పాప తీవ్ర అస్వస్థతకు గురికాగా బచ్చన్నపేట ప్రధాన రహదారిపై వాహనాల గురించి తిరిగినా ఫలితం లేకుండా పోయిందన్నారు. 14వ తేదీనుంచి 19వ తేదీ వరకు కూడా ప్రభుత్వ మాతా శిశు ఆరోగ్యకేంద్రం నుంచి తన మొబైల్‌కు ఎలాంటి సమాచారం అందకపోవడంతో తిరిగి నేరుగా చంపక్‌హిల్స్ ఆస్పత్రికి వెళ్లి అడగగా డ్యూటీలో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్స్ పట్టీ పట్టనట్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ప్రభుత్వ ఆస్పత్రిలో రోజులు గడిచినా నీకంటే ముందు ఉన్నవాళ్లు చాలామందిఉన్నారు పో అంటూ నిర్లక్ష్యంగా సమాధానమిస్తూ మీకు దిక్కున్నచోట చెప్పుకో అంటూ తనను మానసిక సంక్షోభానికి గురిచేసి హేళన చేశారని బాధితుడు మహేందర్ ఆరోపించారు. డ్యూటీలో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్స్ నిర్లక్ష్యం వహించడం వలన సరైన సమయంలో టెస్ట్ రిపోర్టులు రాకపోవడం, డాక్టర్‌ను సంప్రదించే అవకాశం వీలులేకపోవడంతో తమకుమార్తెకు సరైన సమయంలో మందులు అందించలేకపోయామన్నారు. దీంతో అస్వస్థతకు గురైన తమ పాపను జనగామలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సకోసం వెళ్లినట్లు తెలిపారు. తనను మానసికవేదనకు గురిచేసిన జనగామ ఏరియా ఆస్పత్రిలో జనరల్ సర్జన్, మాతాశిశు మందిర్ ల్యాబ్ టెక్నిషియన్‌లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, వైద్యశాఖ నిర్లక్ష్యం ఎలాంటి పేద వారికి ఈ దుస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, 15వ తేదీన మాతా శిశు ఆరోగ్యకేంద్రంలో రక్తపరీక్షలకోసం బ్లడ్‌శాంపిల్స్ ఇచ్చినా సోమవారం నాటికి కూడా రిపోర్టు మెసేజ్ పంపించకపోవడం వారి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా తెలుస్తుంది. ఈవిషయమై జిల్లా వైద్యశాఖ అధికారులు ఏమేరకు విచారణ చేపట్టి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.



Prajavani Acknowledgement Receipt

| | |
|---|---|
| Name | :G Mahender |
| Mobile No. | : 9704502340 |
| Address | :Gopalnagar,Bachannapet,Chinnaramcherla |
| Village | :CHINNARAMANCHERLA |
| Mandal | :BACHANNAPETA |
| Grievance Subject | :Requests |

Your Grievance is Registered vide Registration no.JGNDMHO/E/2024/00012 On21-10-2024Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to Medical Health Officer

**- పేరుకే పెద్దాస్పత్రి...వసతులు నిల్..:**

జనగామ జిల్లాకేంద్రంలో పేరుకు మాత్రమే పెద్దాస్పత్రిగా మిగిలిపోతుంది. అక్కడికి నిత్యం ప్రతీరోజూ చికిత్సనిమిత్తం తరలివచ్చే పేదప్రజలకు చికిత్స నిర్వహించేందుకు అన్నీ ఉన్నా ఆ ఒక్కటి మాత్రం లేదు అనే సామెతగా మిగిలిపోతుంది. అక్కడికి చికిత్సనిమిత్తం వచ్చేవారికి అత్యవసరమైన మందులు కావాలంటే బయట మందులషాపులకు వెళ్లాల్సిందే. ల్యాబ్ ఉన్నా బయటకు వెళ్లాల్సిందే. ఇక ఆస్పత్రిలో సిటీ స్కాన్ ఏళ్ళ తరబడిగా పనిచేయకపోవడంతో దానిని పట్టించుకునే వారే కరువయ్యారు. ఇక జిల్లా ఆస్పత్రిలో పెద్దాస్పత్రి ఉన్నది ఎందుకూ అంటే గాయాలు అయ్యాయంటే అయోడిన్ రాసి పంపించే ఏర్పాట్లు తప్ప సదుపాయాలు కరువయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్‌గారు చొరవ తీసుకుని పెద్దాస్పత్రిలో పేషెంట్లకు అవసరమయ్యే మందులతోపాటు సిటీస్కాన్ ఏర్పాటు తదితర సదుపాయాలు కల్పించే ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివి



మొదటిపేజీ తరువాయి

మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన కూడా జిల్లా పోలీసులు ధైర్యంగా పనిచేస్తున్నారని, తమ ఉద్యోగ విధులలో ఎలాంటి ఒత్తిడి వచ్చిన ఎంత కఠినమైన పరిస్థితులు నెలకొన్న ఏ మాత్రం భయభ్రాంతులకు లోను కాకుండా జిల్లా పోలీసులు పనిచేస్తున్నారని, విపత్కర పరిస్థితులైన వరదల సమయంలో ప్రజలను సంరక్షించడంలో భాగంగా ప్రాణాలకు తెగించి అహర్నిశలు శ్రమించారని, శాంతిభద్రతలు కాపాడడంలో ఎనలేని కృషి చేస్తున్నారని, ప్రతిరోజు పోలీసులు చేస్తున్న సేవల వల్లనే సమాజంలో న్యాయం, సురక్ష స్థాపించబడుతున్నదని ఒకే లక్ష్యం కోసం మనందరం కలిసి పని చేయాలని మన పోలీస్ శాఖ సమాజానికి, దేశానికి సేవ చేయడం అత్యంత ప్రధానమైనదని దేశ భవిష్యత్తు కోసం మరింతగా కలిసి పని చేయాలని, మన దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం అమరవీరుల కుటుంబాలకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేసి వారి సమస్యల పట్ల చర్చించి వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, డి.ఎస్.పి రాములు, డి.ఎస్.పి రవీందర్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్, సి ఐ వెంకటాపురం కుమార్ ,సీఐ షేక్ మస్తాన్ ములుగు ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్, మంగపేట ఎస్సై టీవీ సూరి, వాజేడు ఎస్సై హరీష్ ,ఆర్ఎస్ఐ గోపీచంద్, ఆర్ఎస్ఐ నిర్మల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే



మొదటిపేజీ తరువాయి

గత 70సంవత్సరాల క్రితం నిర్మించిన పాఠశాల భవనం శిధిలావస్థలో ఉండగా గతంలో మరమత్తులో భాగంగా కొంతమేరకు పనులు చేపట్టారు. చిన్నగూడూరు నుండి కందికొండ అడ్‌రోడ్ కు వెళ్లే రహదారి మధ్యలో జయ్యారం ఉండడం సదరు పాఠశాల ప్రక్కనుండే రోడ్డు వెళ్తుండడంతో రోడ్డు వెడల్పులో భాగంగా రోడ్డు మరామత్తు చేయడంతో పాఠశాల ఆవరణం డౌన్ కావడంతో ఎప్పుడు వర్షం వచ్చినా పాఠశాల చెరువును తలపిస్తుంది. రోడ్డు వేసేటప్పుడు సైడ్ డ్రేనేజి, వాటర్ వెళ్లేవిధంగా ఏర్పాటు చేయకపోవడంతో ఇలాంటి దుస్థితి ఏర్పడిందని పలువురు ఆరోపిస్తున్నారు. పాఠశాల ఆవరణలో బోరు ఉండడంతో ఆ బోరులోకి నిల్వ ఉన్న నీరు వెళ్తుందని తద్వారా విద్యార్థులు ఆ నీరు త్రాగి అనారోగ్యాల పాలు అవుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకొని స్కూల్ ఆవరణంలో నీరు నిల్వ లేకుండా రోడ్డుకు సమానంగా చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నెల్లిపాక బంజర పోస్ట్ ఆఫీస్‌లో నిధులు గోల్‌మాల్

**అశ్వాపురం, అక్టోబర్21, ప్రభాతవార్త.**

మండలంలోని నెల్లిపాక బంజర బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో పోస్ట్‌మాస్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జాలోత్ వెంకటేష్ 30నుండి50లక్షల రూపాయలు ఖాతాదారుల సొమ్ము కాజేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు, ఖాతాదారుల కథనంమేరకు రెండుసంవత్సరాల క్రితం విధుల్లో చేరిన ఆయన ఖాతాదారులు జమచేసే సొమ్మును సారపాక సబ్ పోస్ట్ ఆఫీస్‌లో జమ చేయాల్సి వుంటుంది. ఖాతాదారులు, రికరింగ్ డిపాజిట్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు చెల్లించిన సొమ్మునుసబ్ పోస్ట్ ఆఫీస్‌లో జమ చేయకుండా, నకిలీ పాసు పుస్తకాలలో స్టాంప్‌వేసి సంతకం చేసి ఇవ్వడంతో ఖాతాదారులకు అనుమానం రాలేదు. గతవారం నెల్లిపాకబంజర బ్రాంచ్ కార్యాలయంలో 6లక్షల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన ఖాతాదారుడికి 2లక్షల రూపాయలు అత్యవసరం కావడంతో పాసుపుస్తకంతో సారపాక సబ్ పోస్ట్ ఆఫీస్‌లో సంప్రదించగా, ఆ నెంబర్‌తో ఎలాంటి ఖాతా లేకపోవడంతో బాధితుడు నివ్వెరపోయాడు. తనకు జరిగిన మోసం గురించి బాధితుడు గ్రామస్తులకు తెలియజేయగా, గ్రామంలో అనేకమంది ఖాతాదారులు మోసపోయినట్లు తెలుసుకున్నారు. అదేరోజు నుండి బాధితులు పోస్ట్‌మాస్టర్ కోసం వెతుకుతుండగా అదృశ్యమయినట్లు సమాచారం. తమ సొమ్మును ఎలా రాబట్టుకోవాలో తెలియక ఖాతాదారులు లబోదిబోమంటున్నారు.

# ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

*నల్లబెల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

జామీను ఇచ్చిన వ్యక్తిని తరుచు వేదించి అధిక వడ్డీ వసూలుకు పాల్పడడాన్ని భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి కారణమైన రిటైర్డ్ ఉపాధ్యాయున్ని కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆర్య వైశ్య మహాసభ జిల్లా కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు గుప్తా అధ్యక్షతన నిరసన ర్యాలీ నిర్వహించడంతో పాటు తహసీల్దార్ ముప్పుకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ హన్మకొండ పట్టణానికి చెందిన మాదంశెట్టి రాము అనే వ్యక్తి చిరు వ్యాపారంలో భాగంగా పాల ప్యాకిట్ల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగించే వాడని ఈ నేపథ్యంలో ఇదే పట్టణానికి చెందిన ఓ రిటైర్డ్ ఉపాధ్యాయుడు రమేష్ వద్ద ఓ వ్యక్తి అప్పు తీసుకోగా ఆ అప్పుకు జామీనుగా మాదంశెట్టి రాముతో సంతకాలు



చేయించుకున్నారు. అప్పు తీసుకున్న వ్యక్తి గత కొంత కాలం క్రితం ఉడాయించడంతో జామీనుగా ఉన్న రామును ఒత్తిళ్లకు గురి చేసి తరుచు రిటైర్డ్ ఉపాధ్యాయుడు రమేష్ వేదించే వాడని ఈ నేపథ్యంలో తాను ఇచ్చిన అప్పు నువ్వే తీర్చాలని తరుచూ ఇబ్బంది పెడుతూ పది రూపాయల వడ్డీ తీసుకోవడం జరిగిందన్నారు. ఇలా ఇచ్చిన అప్పు కంటే తాను జామీనుగా ఉన్న తరుణంలో నాలుగింతల వడ్డి రూపంలో చెల్లించినప్పటికి అప్పు దారులు వేదించడాన్ని భరించలేక క్రిమీ సంహారక మందు తాగి రాము ఆత్మహత్య చేసుకున్నాడని నిరుపేద కుటుంబంలో జన్మించిన రాముపై అప్పుల భారం మోపి వేదించడమే కాక అతడు ఆత్మహత్య చేసుకునేలా ఇబ్బందులకు గురి చేసి నిండు ప్రాణాలు తీసిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు రమేష్‌పై చట్టరిత్య చర్యలు తీసుకోవడంతో పాటు అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం సామాజిక వర్గానికి చెందిన రాము ఆత్మహత్యపై 20లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు వారి కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ కొలువులో అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తా, నల్లబెల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మురికి రవీందర్, మండల కోశాధికారి మురికి మనోహర్‌రావు, మీడియా ఇంచార్జి రామిని నాగరాజు, బచ్చు కిరణ్, పురం సతీష్, వెలగందుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ కులస్తులు ఐక్యతను చాటుకోవాలి

*చెన్నారావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

సమస్యల పరిష్కారం డిమాండ్ల సాధన కోసం మాదిగ కులస్తులు ఐక్యతను చాటుకోవాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అద్యక్షుడు కట్ల రాజశేఖర్‌మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ మాదిగ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సోమవారం మాదిగల చైతన్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ కులస్తులపై భౌతిక దాడులు పెరుగుతున్నాయన్నారు. వీటిని అడ్డుకొని సంఘటితం కావాలన్నారు. కాగా ఈ నెల 26న హన్మకొండలో నిర్వహించే ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలన్నారు.

**-నూతన గ్రామ కమిటీ ఏర్పాటు...:** కాగా గ్రామంలో ఎంఆర్‌పిఎస్ నూతన గ్రామ కమిటిని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా బరుపట్ల వీరేష్, ప్రధాన కార్యదర్శిగా చిలపాక ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా బొమ్మెర రవీందర్, మేకల ప్రవీణ్, నమిండ్ల సుమన్, కార్యదర్శిగా చిలపాక అజయ్, స్వామి, మదూకర్, అలాగే సహాయ కార్యదర్శిగా చిలపాక అనిల్ ఎన్నికయ్యారు.

## రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన విశ్వశాంతి చిన్నారులు

*గార్ల, అక్టోబర్21 ప్రభాతవార్త:*

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయంలో చదువుతున్న చిన్నారులు 10వ తరగతి చదువుతున్న అబర్ల సృజనకుమార్, 8వతరగతి చదువుతున్న ఎదునూరి శ్రీలక్ష్మి, గడ్డం నవ్యనిఖిల,లు ఎంపికైనట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ పసుపులేటి రమేష్ సోమవారం తెలిపారు. ఈనెల18న మహబూబాబాద్ జిల్లాలో అండర్14, 17 విభాగాలలో నిర్వహించిన బాస్కెట్‌బాల్ జిల్లాస్థాయి పోటిలో చిన్నారులు పాల్గొని ప్రతిభకనబరిచి అండర్14 బాలికల విభాగంలో ఎదునూరి శ్రీలక్ష్మి, గడ్డం నవ్యనిఖిల, అండర్17 బాలుర విభాగంలో అబర్ల సృజనకుమార్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారు. త్వరలో జరుగనున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొనున్నారని తెలిపారు. విద్యాలయం నుండి రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల విద్యాలయం కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి హర్షం వ్యక్తం చేసి చిన్నారులను అభినందించారు. విద్యతో పాటు క్రీడలలో పాల్గొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, అంతేకాకుండా భవిష్యత్‌లో జాతీయస్థాయిలో ఎంపికై ప్రతిభకనబరచాలని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విద్యాలయం ప్రిన్సిపాల్ పి.రమేష్, ఉపాద్యాయులు శ్రీనివాస్, మునీర్, ఉపేందర్, రవికృష్ణ, రాజేందర్, విజయరాజ్, కార్తిక్, సంధ్య, శారధ, షహనాజ్, రహమతున్నిసా, సమీన, రేణుక, లలిత, అస్మజబీనా, హారిక, రమీల, స్వాతిబిందు, రాజ్యలక్ష్మి,లు అభినందించారు.



## ప్రభుత్వ పాఠశాలలే ముద్దు ప్రైవేటు పాఠశాలలు వద్దు

*నల్లబెల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



కార్పొరేట్ స్థాయిలో నెలకొల్పబడిన ప్రభుత్వ పాఠశాలలే ముద్దు విద్యను కొనుక్కొనే ప్రైవేటు పాఠశాలలో వద్దని జేడీ ఫౌండేషన్ సంస్థ కన్వీనర్ పింగిళి కవితారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణి కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానందం అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కవితారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదువుకొని లక్ష్య సాధన వైపు ముందుకు సాగాలని ఆమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం, అంఖితభావం, అర్హత కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య బోధించబడుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడంతో పాటు భలోపేతం చేయాలన్నారు. నేటి సమాజంలో విద్యను కార్పొరేట్ పాఠశాలల్లో కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఈ పరిస్థితి నుండి విముక్తి కలుగాలంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ద్వారా సాధ్యమవుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణి కార్యక్రమం చేపట్టారు. ప్రధానోపాధ్యాయుడితో పాటు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకు జేడీ ఫౌండేషన్ అందించిన టీషర్ట్స్‌తో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు వారు జేడి ఫౌండేషన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సౌందర్య, వేణుగోపాలచారి, విజేందర్, కుమారస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

*దుగ్గొండి, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



గ్రామాల్లో మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నేషనల్ లెవల్ మానిటరింగ్ మెంబర్ సుబ్రహ్మణ్యరెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మిపురం, పోనకల్, గిర్నిబావి గ్రామాల్లో సోమవారం సెంట్రల్ టీమ్ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామి పనులు, మహిళా సంఘాలను పరిశీలించారు. ముందుగా గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. పల్లె ప్రకృతి వనం వననర్సరీ, స్మశానవాటికలను పరిశీలించారు. గ్రామపంచాయతీ సిబ్బంది పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఉపాధిహామి పనులు కూలీలకు కల్పించే విధంగా చేయాలన్నారు. మహిళా సంఘాల కుటీర పరిశ్రమలను పరిశీలించారు. మహిళలు రుణాలు తీసుకొని వ్యాపారం చేస్తున్నారని సంఘాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ లెవల్ మానిటరింగ్ మెంబర్ జగదీశ్వర్‌రెడ్డి, ఎంపిడివో డా.అరుందతి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏపీఎం రాజ్‌కుమార్, శ్రీనివాస్, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు కొండల్‌రెడ్డి, టీఏలు భద్రునాయక్, మౌనిక, సీసీ బాబు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

**-బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు మృతి**

*మహబూబాబాద్,అక్టోబర్21,ప్రభాతవార్త:*



ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు మృతిచెందిన విషాదకర సంఘటన సోమవారం మండలంలోని కంబాలపల్లి శివారులో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గూడూరు మండలం పొనుగోడు గ్రామానికి చెందిన సంగెం మణికంఠ, అరుణ్ తన స్నేహితున్ని రైలు ఎక్కించడానికి ద్విచక్ర వాహనంపై మహబూబాబాద్‌కు వస్తుండగా మహబూబాబాద్‌కు చెందిన వ్యక్తి కారులో వెళుతూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న యువకులకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతిచెందారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉరివేసుకొని జార్ఖండ్ వాసి ఆత్మహత్య

*మహదేవపూర్(కాటారం), అక్టోబర్ 21, ప్రభాతవార్త*

జార్ఖండ్ రాష్ట్ర బొకారో జిల్లాకు చెందిన విష్ణు మహతు(20) అనే యువకుడు మహదేవపూర్ శివారులో గల అయ్యప్ప టెంపుల్ సమీప అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లుమహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ సోమవారం తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు..విష్ణు మహతు కూలీ పనులు చేసుకుంటూ మహదేవపూర్‌లో ఒక రూమ్‌లో తన తోటి మిత్రులతో కలిసి నివసిస్తున్నట్లు తెలిపారు. విష్ణు మహతు ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు వ్యసనంగా మారి అప్పుల్లో కూరుకు పోయాడన్నారు. ఈనెల 18న మధ్యాహ్నా సమయంలో తాను ఉంటున్న రూమ్ నుండి ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లినట్లు తెలిపారు. అతని ఆచూకీ కోసం వెతికిన రూమ్ సభ్యులు సోమవారం మధ్యాహ్నా సమయంలో మహదేవపూర్ శివారు అయ్యప్ప టెంపుల్ పక్కన గల అటవీ ప్రాంతంలో ఒక చెట్టుకు ఉరి వేసుకొని వేలాడుతు కనపడినట్లు తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల వల్ల అప్పులు ఎక్కువై వాటిని ఎలా తీర్చాలో తెలియక, జీవితం మీద విరక్తి చెంది ఉరి వేసుకొని చనిపోయినట్లు తెలిపారు. మృతుని మిత్రుడు ధనేశ్వర్ మహతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని అతని స్వగ్రామమైన అలోకడి గ్రామం బారాషాబాద్ మండలం బొకారో జిల్లా జార్ఖండ్ రాష్ట్రానికి తరలించినట్లు తెలిపారు.

## ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలి

*నల్లబెల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రతి ఉపాధ్యాయుడు ఓటరు నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అన్నాదేవి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుతో పాటు ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని ఆమె ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నవంబర్ 6 వరకు కొత్తగా ఓటర్ల నమోదు ప్రక్రియ ఉంటుందని ఇదే నెల 23న ఎన్నికల సంఘం జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే వాటికి సంబంధించినమార్పులు, చేర్పుల ప్రక్రియ డిసెంబర్ 9 వరకు కొనసాగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తప్పకుండా ఓటరు నమోదు జాబితాలో చేరాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రావూఫ్, మండల అధ్యక్ష కార్యదర్శులు కత్తి కుమారస్వామి, ఎడబెల్లి రాజిరెడ్డి, మండల సభ్యులు సంతోష్‌కుమార్, బుచ్చన్న, శోభ, జ్యోతి, కొమురయ్య, హైమ, పద్మజ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్కను కలిసిన రైస్ మిల్లర్స్



అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్

**ములుగు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ను నూతనంగా ఎన్నికైన రైస్ మిల్లర్స్ ములుగు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ తో పాటు సభ్యులు సోమవారం జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా మంత్రి సీతక్క బాదం ప్రవీణ్ తో పాటు సభ్యులను శాలువాలతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని రైతుల అభివృద్ధికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నిరంతరం శ్రమించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సందర్భంగా మిల్లర్స్ అసోసియేషన్ నిరంతరం శ్రమించాలని అన్నారు. అనంతరం రైస్ మిల్లర్స్ తమ తమ సమస్యలపై మంత్రి సీతక్క తో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహోదర్ రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, మరియు ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అక్కల రఘోత్తం, సంయుక్త కార్యదర్శి భద్రయ్య, ఈసీ బాడీ మెంబర్ ఎల్. లక్ష్మీనారాయణ, బాయిల్డ్ మిల్లర్స్ శ్రవణ్ కుమార్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సంఘీభావం

తెలిపిన బిఆర్ఎస్ నాయకులు జంపన్న



**ములుగు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** గ్రూపు వన్ విద్యార్థులకు సంఘీభావం తెలిపిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్‌ని హౌజ్ అరెస్టు చేశారని విషయం తెలుసుకొని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ హైదరాబాద్ వెళ్లి ఆర్ఎస్‌పీ చేస్తున్న పోరాటానికి మద్ధతుగా హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి సంఘీభావం తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో నాయకులు గుండారపు రాజు, అన్నారపు నాగార్జున, కన్నెబోయిన విక్రమ్ యాదవ్, బాదావత్ రాజ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటమీలను క్రీడాకారులు సమానంగా స్వీకరించాలి

*గార్ల, అక్టోబర్21 ప్రభాతవార్త:*



క్రీడాపోటీలలో గెలుపు ఓటమీలు సహజమని, గెలుపు, ఓటమీలను క్రీడాకారులు సమానంగా స్వీకరించాలని బంజార యువజన సేవాసంఘం వ్యవస్థాపకులు, ఆలయకమిటి మాజీ చైర్మన్ భూక్య కస్నానాయక్ అన్నారు. శ్రీవేటవెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలను పురస్కరించుకొని ప్రతియేటా నిర్వహిస్తున్నందున గత మూడు రోజులుగా క్రీడామైదానంలో నిర్వహించిన నాలుగు జిల్లాల స్థాయి కబడ్డి పోటీలు, డ్యాన్స్ బేబి డ్యాన్స్ పోటీలలో గెలుపొందిన విజేతలకు సోమవారం బహుమతులు అందజేత కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవస్థాపకులు కస్నానాయక్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రామీణ క్రీడా, కళకారులను ప్రోత్స హించి, క్రీడానైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో ప్రతియేటా క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత, ప్రజలు సహకరించి క్రీడలను విజయవంతం చేస్తున్నారని అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, రాముగౌడ్, భూక్య నాగేశ్వరావు, ప్రముఖులు గోర్మాత్రోబాయ్, లచ్చిరాంనాయక్, సంఘం అద్యక్షులు భూక్య రాంసింగ్‌నాయక్, సభ్యులు చిరంజీవి, మాళోత్ శాంతికుమార్, భూక్య రమేష్, బాణోత్ మల్లిబాబు, టిటిఎఫ్ రాష్ట్ర అద్యక్షులు బాణోత్ వీరునాయక్, తదితరులున్నారు.

## హుస్సేన్‌నాయక్‌కు ఘనస్వాగతం

*బచ్చన్నపేట, అక్టోబరు 21 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలం కొండాపూర్ మేకల తండాలో ఆత్మహత్యకు పాల్పడిన లకావత్ శ్రీను కుటుంబాన్ని పరామర్శించేందుకుగాను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ హాజరయ్యారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని చౌరస్తాలో నియోజకవర్గ బీజేపీ నాయకులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, దశమంత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి, జిల్లా



ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, రంగురాము, పూసల శ్రీమాన్, దుంపల సంపత్, కమ్మగాని శ్రీకాంత్, భాగాల నవీన్‌రెడ్డి, నర్సింహాచారి, రాజేష్, రవికుమార్, విష్ణువర్ధన్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ ఉప్పు వాడాలి

–డాక్టర్ రవి

**మరిపెడ,అక్టోబర్21,ప్రభాతవార్త:** ప్రజలందరు అయోడిన్ ఉప్పుని వాడి



ఆరోగ్యవంతులుగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం 2024ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోడైజ్‌డు ఉప్పును ప్రతి రోజు 5గ్రాములు వాడాలన్నారు. ప్రపంచం మొత్తం జనాభాలో 30శాతం మంది అయోడిన్ లోపం వలన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారుని అన్నారు. అయోడిన్ లోపం వలన పుట్టిన పిల్లల్లో చురుకుదనం లేకపోవడం, పెరుగుదల లోపం, జ్ఞాపకశక్తి తగ్గి చదువులో ప్రతిభ చూపించలేకపోవడం జరుగుతుందన్నారు. అయోడైజ్‌డ్ ఉప్పు వాడడం వలన గర్భస్రావం, మృతశిశుజననం, అసంపూర్ణ పిండ మెదడు అభివృద్ధి, తక్కువ మానసిక, శారీరక పెరుగుదల, గాయిటర్, తక్కువ అభ్యసన సామర్థ్యాలు నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, సూపర్‌వైజర్ కృష్ణ, సుదర్శన్, లక్ష్మికుమారి, ఏఎన్ఎం సరళ, శ్రీదేవి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## పాఠశాలలను సమర్ధవంతంగా నిర్వహించాలి

మండల విద్యాశాఖాధికారి టి. ప్రభాకర్



**వెంకటాపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** పాఠశాలను సమర్ధవంతంగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి టి. ప్రభాకర్ కోరారు. మండల కేంద్రంలోని ప్రైమరీ పాఠశాలలో ఎస్ఏ 1 పరీక్షలను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు వేల్పుగొండ రవీందర్ అధ్యక్షుతన ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇంగ్లీషు, తెలుగు పాఠ్యాంశాల్లో చదువడం, రాయడం రావాలని, అలాగే గణితంలో కూడిక, తీసివేతలు, భాగహారాలు చేసేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన పేర్కొన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన చేయాలని, ఎస్ఏ 1 పరీక్షలో మంచి మార్కులు సాధించేలా చూడాలని ఆయన అన్నారు.

## లక్ష్మీదేవిపేట పాఠశాలలో శ్రమదానం చేసిన

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కమిటీ



**వెంకటాపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండల పరిధిలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదాన కార్యక్రమం చేశారు. పాఠశాల ప్రహారీ గోడ కాంప్లెక్స్‌కు పెరిగిన చెట్లను, పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి చెట్లను గొడ్డళ్లతో నరికి పాఠశాల ఆవరణను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ కారుపోతుల యాదగిరి, మాజీ సర్పంచ్ గట్టు కుమార స్వామి, ప్రముఖ వ్యాపారి రేపాల సత్యనారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ ఎంబటి సదయ్య, మత్స్య సహకార సంఘం డైరెక్టర్ ఎంబటి సదయ్య, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు బద్రి, కలాం ఫౌండేషన్ ఆర్గనైజర్, పాఠశాల సీనియర్ టీచర్ పెండ్యాల సలేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త*

మండలంలోని చిప్పలపల్లి, బాజకుంట, బెండల్‌పహాడ్ గ్రామాలలో పిఎసిఎస్, ఐకెపిల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రల సేవలను సద్వినియోగ పరుచుకుని దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, బండ సాగర్ రెడ్డి, వడెడ భూపాల్ రెడ్డి, సట్టు సత్తయ్య, భరత్, నర్సింహ్మా, అచ్చాలు, శ్యాంసుందర్ రెడ్డి తదితులు పాల్గొన్నారు.

# శిక్షణ కేంద్రాల్లో సీట్ల భర్తీకి చర్యలు చేపట్టాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా అడ్వాన్స్డ్ ట్రైనింగ్ కేంద్రాల ద్వారా శిక్షన కేంద్రాల్లో సీట్ల భర్తీకి చర్యలు తసీఉకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో సీట్లు భర్తీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అడ్వాన్స్డ శిక్షణా కేంద్రంలో 6కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ఆరు కోర్సుల్లో 172సీట్లు ఉన్నాయని, ఇప్పటి వరకు 43మంది దరఖాస్తులు చేశారని, ఈనెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసేందుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. కోర్సులు పూర్తి చేయడం వల్ల యువతకు ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఉపాధి కల్పనకు అవకాశం ఉన్న కోర్సులను అధ్యయనం చేసి ప్రభుత్వం అడ్వాన్స్డ కోర్సులను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ఆధునాతన శిక్షణా కేంద్రాల్లో అడ్మిషన్ల ప్రక్రియ పర్యవేక్షణకు డిపిఓ, డిర్డీఓలను ప్రత్యేక నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. ఈనెల 24వ తేదీన ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో 10వ తరగతి ఆపై విద్యార్హతలున్నా విద్యార్థులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శిక్షణ కేంద్రాలు వృత్తి శిక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడ్డాయని, 10వ తరగతి ఆపై విద్యార్హతలు ఉన్న విద్యార్థులకు అడ్మిషన్‌లు జరుగుతున్నట్లు తెలిపారు. కేంద్రాల్లో నిర్వహించబడే శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు ప్రాథమిక ఆవశ్యకతల నుంచి ప్రొఫెషనల్ స్థాయికి చేరేవిధంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేయుటకు చివరి తేదీ ఈనెల 30వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు 8985100563 నెంబర్‌కు కాల్ చేసి సమగ్ర సమాచారం తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. డిఈఓ, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, ఉపాధి కల్పన అధికారి, డిర్డీఓ, డిపిఓ, పరిశ్రమల శాఖ జిఎం, వ్యవసాయ అధికారి అవగాహన సదస్సు కార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అడ్వాన్స్డ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ జాంలా నాయక్, డిపిఓ నారాయణ రావు, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, విద్యాశాఖ అధికారి రాజేందర్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటయ్య, ఉపాధి కల్పనాధికారి శ్యామల వీడియో కాన్ఫరెన్స్‌లు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ఇసుక రవాణా చేసే వాహనాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



పరిమితికి మించి ఇసుక రవాణా చేసే వాహనాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ టీజీఎండిసి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశపు హాలులో రెవెన్యూ, పోలీస్, టీజీఎండిసి, మైనింగ్, రవాణా, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, పంచాయతీ రాజ్, భూగర్భ జలాలు తదితర శాఖల అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పరిమితికి మించి ఇసుక రవాణా చేయడం వల్ల రహదారులు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రమాదాల నియంత్రణకు నిరంతర పర్యవేక్షణ చేయాలని, అలాంటి వాహనాలకు జరిమానా విధించాలని ఆయన ఆదేశించారు. గతంలో ఇసుక తీయడానికి అనుమతి ఇచ్చిన అన్నారం, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుల్లో వర్షాలు, వరదల వల్ల అనుమతి ఇచ్చిన మేరకు ఇసుక తీయలేకపోయారని తిరిగి అనుమతి ఇచ్చేందుకు టీజి ఎంఐడిసి ఎండికి సిఫారసు చేయాలని సూచించారు. అధిక ఇసుకలోడుతో వెళ్తున్న వాహనాల నుండి ఇసుకను సంబంధిత మండల తహశీల్దార్ పర్యవేక్షణలో దిగుమతి చేసి అట్టి ఇసుకను ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మైనింగ్ ఏడి జయరాజ్, టిజిఎండిసీ పిఓ శ్రీరాములు, డిపిఓ నారాయణ రావు, రవాణా శాఖ అధజకారి సంధాని, కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, ఇరిగేషన్ డిఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిసారించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త :*



ప్రజావాణి దరఖాస్తులపైన ఆయా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు రోహిత్‌సింగ్, పింకేష్‌కుమార్‌లతో కలిసి కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలనుంచి వివిధ రకాల సమస్యలతో కూడిన దరఖాస్తులను తీసుకొని సత్వర పరిష్కారానికై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకొని వస్తారని, వారి వినతులను వీలైనంత త్వరగా అధికారులు పరిష్కరించాలన్నారు. జిల్లాస్థాయిలో ప్రతీశాఖ వారీగా అలాగే మండలాల వారీగా జిల్లా అధికారులను, తహసీల్దార్‌లను ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అందుకు గల కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల గురించి తహసీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్, పంచాయతీ సెక్రటరీలతో కోఆర్డినేట్ చేసుకొని మొదటి ప్రాధాన్యత పనిగా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి నలబై దరఖాస్తులు రాగా అందులో కొన్ని వినతుల వివరాలు ఉన్నాయని తెలిపారు. ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ప్రణాళికాబద్ధంగా ఓటరు జాబితా సవరణ

**- ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి**

*జనగామ టౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త :*




జిల్లాలో ఓటరు జాబితా సవరణ 2024-25కు సంబంధించిన ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లా కలెక్టర్‌తో వీడియో సమావేశం ద్వారా మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదకు వసునతన్న దరఖాస్తులవిచారణ మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలన్నారు. ఉమ్మడి మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల స్థానానికి లక్షదరఖాస్తులు, టీచర్ల స్థానానికి 2046దరఖాస్తులు రాగా పట్టభద్రుల 7వేలు దరఖాస్తులు మాత్రమే విచారణ పూర్తయ్యాయని, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల స్థానానికి 2730దరఖాస్తులు వస్తే అన్ని పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. పెండింగ్‌లో ఎమ్మెల్సీ స్థానాల ఓటరు నమోదు దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని కలెక్టర్‌లకు ఆదేశించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబరు 6లోపు నమోదు చేయాలని అన్నారు. ఓటరు జాబితా సవరణ 2024-25కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీనికోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని అన్నారు. జనవరి 1, 2025 నాటికి 18సంవత్సరాలు నిండే ప్రతీ ఒక్కరికి తప్పనిసరిగా ఓటుహక్కు కల్పించాలని అన్నారు. యువ ఓటర్లనమోదుతోపాటు దివ్యాంగులు, థర్డ్‌జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్లనమోదు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఓటరు జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదలకుండా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఈనెల 29న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటరు నమోదు దరఖాస్తులను నవంబరు 29వరకు స్వీకరిస్తామని, డిసెంబరు 26వరక అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటరు జాబితా ప్రచురించాలని తెలిపారు. వీసీఅనంతరం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025కి సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆవిష్కరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, ఆర్డిఓ కొమురయ్య, డీఆర్‌డీఓ పీడీ వసంత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జీని కలిసిన సింగరేణి జీయం

*భూపాలపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జడ్జీ పి.నారాయణ బాబుని జిల్లా ముఖ్య అధికారుల సమన్వయ సమావేశంలో సింగరేణి జీయం సయ్యద్ హబీబ్ హుస్సేన్ సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా జడ్జీ నారాయణ బాబుకు జీయం సయ్యద్ హబీబ్ హుస్సేన్ పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

## దెబ్బతిన్న రోడ్లను త్వరితగతిన పునః నిర్మించాలి

**-అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త :*

అకాల వర్షాల వల్ల దెబ్బ తిన్న మున్సిపల్ రోడ్లను త్వరితగతిన పునఃనిర్మించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. వర్షాల వల్ల దెబ్బతిన్న మున్సిపల్ రోడ్లను సోమవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా పునః నిర్మాణం అవుతున్న మున్సిపల్ రోడ్ల పనులన్నీ వారంలోగా పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే 3వ వార్డులో కాలువ పూడిక తీత పనులనుచూసి చెత్తాచెదారం లేకుండా పూర్తిస్థాయిలో క్లీనింగ్ చర్యలు చేపట్టాలన్నారు. 17వ వార్డులో మున్సిపల్ రోడ్ నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించి గుంతలు లేకుండా రోడ్డు నిర్మాణం సరిగా ఉండేలా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మునిసపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# పోలీసు అమర వీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

## ప్రజల గుండెల్లో పోలీసు అమర వీరుల జ్ఞాపకాలు

## వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమర వీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో అమర వీరుల స్థూపం వద్ద పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుంచి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో ప్రాణాలు త్యాగాలు చేసిన 241 మంది పోలీసు అమర వీరుల పేర్లను అదనపు డిసిపి రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న వరంగల్ పోలీసు కమిషనర్‌తో పాటు వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ల డా.సత్య శారత, ప్రావీణ్య, కర్నల్ రవికుమార్, రవి, డిసిపిలు షేక్ సలీమా, రవీందర్‌తో పాటు అదనపు ఏసిపిలు, ఇన్స్‌పెక్టర్లు, ఆర్ఐలు, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పోలీసు అమర వీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళ్లర్పించారు. అనంతరం ఆర్ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ర చేసి మరణించిన పోలీసు అమర వీరుల కోసం అధికారులు, సిబ్బంది, అమర వీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ ప్రజల కోసం తమ ప్రాణాలు అర్పించిన పోలీసులు చిరస్మరణీయులని పోలీసు అమరవీరులు చూపిన ధైర్యం మార్గదర్శకాన్ని అనుసరిస్తూ ప్రజల శ్రేయస్సు కోసం పాటు పడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతి, నిజాయితీతో పని చేయాల్సి ఉంటుందని, పోలీసు అమర వీరుల త్యాగాలను మరువలేమని అన్నారు. వారు ఎల్లపుడు మన గుండెల్లోనే ఉంటారని, వారు మన మధ్య లేకున్నా, మనం వారిని స్మరిస్తూనే ఉంటామని, అసువులు బాసిన అమర వీరుల కుటుంబాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, వారికి ఎలాంటి సమస్య ఉన్నా వారికి పోలీసు విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీసు కమిషనర్ అన్నారు. అనంతరం పోలీసు కమిషనరేట్ కార్యాలయం నుంచి మిషన్ హస్పిటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీసు అమర వీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళా బృందం సభ్యులు పాల్గొని పోలీసు అమరవీరులకు జోహార్లు అర్పించారు.





## మామునూరు పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని మామునూరు పోలీసు స్టేషన్‌ను వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సోమవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీసు స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులతో పాటు పెండింగ్ ఫైళ్లు, పలు దర్యాప్తులో ఉన్న కేసు వివరాలను కమిషనర్ ఇన్స్‌పెక్టర్ రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బంది పనితీరు, పోలీసు స్టేషన్ పరిసరాలను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై కమిషనర్ వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ రమేష్, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చిన్న గుంతలే పెద్ద ప్రమాదాలకు దారి తీస్తాయి

## రోడ్డు ప్రమాదాల నివారణకు కనపడని చర్యలు..

*నడికూడ,ప్రభాతవార్త:*

రోడ్డు ప్రయాణం చేసేటపుడు వాహనదారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా రోడ్డు మీద కనిపించి కనిపించని చిన్న చిన్న గుంతలు పెద్ద ప్రమాదాలకు దారి తీస్తాయి.రోడ్లపై ఏర్పడిన చిన్న గుంతలను నిర్లక్ష్యం చేస్తే అవి పెద్ద పెద్ద గుంతలుగా మారుతున్నాయి.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబందిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రోజూ రోడ్డుపై ఎన్నో సంఘటనలు జరిగి వాహనదారులు గాయాలపాలవుతున్నారు.చిన్న చిన్న రంధ్రాలను తప్పించబోయి వాహనాలు అదుపుతప్పి వాహనదారులు కింద పడిపోతున్నారు.మూలమలుపుల వద్ద,కల్వర్టులు ఉన్నచోట కూడా ఇలాంటివి రోడ్డుపై చిన్న గుంతలను నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు.కొన్ని సందర్భాల్లో ప్రమాదం పెద్దగా అయి మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి.నడికూడ మండల పరిది గ్రామాలకు వెళ్లే దారుల్లో అక్కడక్కడా బీటి రోడ్లపై గుంతలు ఏర్పడి వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి సమయాల్లో అయితే గుంతలు కనపడక ప్రమాదాలు సంబవిస్తున్నాయి.వర్షం పడినపుడు గుంతలో నీరు చేరి ఏర్పడకుండా ఉంటున్నాయి.గ్రామాలకు వెళ్లే రహదారుల్లో కొందరు రైతులు పైప్ లైన్ కోసం రోడ్డును తవ్వి వాటిని అలాగే వదిలేస్తున్నారు.నడికూడ మండల పరిది గ్రామాలకు వెళ్లే దారుల్లో మూలమలుపులు కూడా ప్రమాదాలకు దారి తీస్తున్నాయి.అంతే కాకుండా మూలమలుపుల వద్ద రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగి చెట్లు వాహనాదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకుండా ప్రమాదకరంగా ఉన్నాయి.దీంతో వాహనదారులు రోడ్డుపై ప్రయాణం చేయాలంటేనే జంకే పరిస్థితి ఏర్పడుతుంది.చిన్న చిన్న గుంతలను నిర్లక్ష్యం చేయకుండా సంబందిత అధికారులు స్పందించి రోడ్లపై ఏర్పడిన గుంతలను గుర్తించి వాటిని పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.





## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

### ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించండి

### జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

బల్దియాలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్



హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 78 ఫిర్యాదులను పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాల వారీగా అధికారులకు అందజేశారు. ఇప్పటి వరకు నిర్వహించిన అన్ని విభాగాల ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, పెండింగ్‌లపై సమీక్షించి ఆయా శాఖలు పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. టౌన్‌ప్లానింగ్ విభాగానికి సంబంధించిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సిఎం హెచ్ఓ డా.రాజిరెడ్డి, హెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్‌ఛార్జి సిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, ఎంహెచ్ఓ డా.రాజేష్, టి.ఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజల కోసమే పని చేస్తా...

### భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు..

### వాజేడు మండలంలోని ప్రజలతో ముఖాముఖీ...

*వాజేడు, ప్రభాతవార్త :*

నిత్యం ప్రజలకోసమే పని చేస్తానని భద్రాలచం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. వాజేడు మండలంలో సోమవారం పర్యటించిన ఆయన ప్రజలతో ముఖా ముఖీ కార్యక్రమంలో భాగంగా అన్ని పంచాయితీల్లో ప్రజలతో సమావేశం అయ్యారు. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకున్న ఎమ్మెల్యే తమ పరిధిలో ఉన్న వాటిని తక్షణమే పరిష్కరించటానికి అధికారులతో మాట్లాడారు. మోడీకుంట సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, చంద్రుపట్ల గ్రామానికి కరకట్ట విషయమై మంత్రి గారి ద్వారా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అంతకు కృష్ణాపురం, టేకులగూడెం, చంద్రుపట్ల, పేరూరు, దర్మవరం, అయ్యవారిపేట, చింతూరు, చెరుకూరు, గుమ్మడిదొడ్డి వాజేడు, పూసూరు, ఏడజర్లపల్లి గ్రామపంచాయితీల్లో ప్రజలతో ముఖాముఖీ సమావేశం అయిన ఎమ్మెల్యే వారి సమస్యలు సవధానం గారు వినని ఎక్కువ గారు పెన్షన్ రావటం లేదు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల గురించి అడగగా తర్వరలోనే ప్రభుత్వం ఇస్తుందని దీపావళి తరువాత డబుల్ బెడ్‌రూమ్‌లు మంజూరు చేస్తామని అన్నారు. మండలానికి ఏడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే మంత్రులతో అభివృద్ధి అనులు ప్రారంభిస్తానని, ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని మహిళలకు ఉచిత బస్సు రైతులకు రుణమాఫీ, ఉచిత విధ్యుత్ 500 వందలకు గ్యాస్ ఇస్తున్నట్లు తెలిపారు. ఇంకా రుణమాఫీ కాకుండా మిగిలిన వారికి డిసెంబర్ లోపు పూర్తిగా రుణ మాఫీ చేస్తామని అన్నారు. అంతకు ముందు పేరూరు పిహెచ్‌సి ఆకస్మికంగా సందర్శించి రోగులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టైఫాయిడ్ కేసులు ఎక్కువగా వస్తున్నాయని వైద్యులు చెప్పటంతో గ్రామ పంచాయితీ కార్యదర్శులు నీటిని క్లోరినేషన్ చేయ్యాలని గ్రామపంచాయితీల్లో పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. మండలంలో సమస్యలు నిర్లక్ష్యం చెయ్యొద్దని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వవీరభద్ర ప్రసాద్, ఎమ్‌పిఓ శ్రీకాంత్ నాయుడు, పిఏ సి యస్ ఛైర్మన్ యాగ్గడి అంజయ్య, గ్రామ పంచాయితీ కార్యదర్శులు రవీందర్, ప్రభాకర్, ప్రసాద్, రమేష్ పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్, వాజేడు ఎస్సై హరీష్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేనార్ధన్ నాయకులు విక్రాంత్, ప్రసాద్ రాజు, జగన్నాధరాజు, చెన్నం ఎల్లయ్య, దాట్ల వాసు, కాకర్లపూడి కళ్యాణ్, దుర్గరావు, రాణి మేకలరాంబాబు, మాజీ ఎంపిపి శ్యామల శారదా, మాజీ జెడ్పిటీసీ, ఖాజావలి, లక్ష్మణ్, కాళీ తదితరులు పాల్గొన్నారు.



# దేవాదుల ప్రాజెక్టు ఏర్పాటు జిల్లాకు ఒకవరం

**- అందరి సహకారంతోనే మార్కెట్ కమిటీ ఏర్పాటు**

**- ఘనంగా మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవం**





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లాకేంద్రంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఆధ్వర్యంలో సోమవారం జనగామ జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌తోపాటు సభ్యులచే ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలోని చౌరస్తానుంచి ర్యాలీగా వ్యవసాయ మార్కెట్ వరకు చేరుకుని మార్కెట్ వద్ద ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో ముఖ్య అతిథులు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జనగామ నుంచి అనేకమంది ప్రజలు పొట్టపట్టుకుని వలస వెళ్లుతున్నారని దేవాదుల ప్రాజెక్టును ఏర్పాటు చేయగా అది జిల్లాకు ఇప్పుడు ఒక వరం అన్నారు. గతంలో ఖరీఫ్ రబీ కలుపుకుని ఒక లక్ష మెట్రిక్ టన్నులు కూడా కాకపోయేదని ఇప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ఒక పది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తూ మొదటి స్థానంలో ఉందన్నారు. జనగామలో నేను ప్రభుత్వ ఆస్పత్రి, గవర్నమెంట్ కాలేజీ తీసుకరావడం జరిగిందని, జిల్లా ఏర్పాటులో నా పాత్ర పోషించానని తెలిపారు. జనగామ ప్రాంత అభివృద్ధి చేయడంలో పూర్తిసహ కారం అందిస్తానన్నారు. గ్రూప్1 అడ్డుకోవాలని బీఆర్ఎస్ బీజేపీలు ఒకరికోసం ఒకరు చేస్తున్నారు తప్ప ఎందుకు చేస్తున్నారో వారికే తెలియదని ఎద్దేవాచేశారు. బీఆర్ఎస్‌పార్టీ ఒక డీఎస్సీ, గ్రూప్ పోస్టులు వేయలేదు కానీ మీరు కాంగ్రెస్‌పార్టీని అడిగేవారా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ బీజేపీ వారి మాటలు నమ్మి తే మోసపోతారన్నారు. కాగా, 2014లో కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత ఇప్పుడు వారి ఆస్తులు ఎంత అనేది బయటపెట్టాలని కడియం డిమాండ్‌చేశారు. కాంగ్రెస్‌పార్టీలో కార్యకర్తలు చిన్నచిన్న మనస్పర్థాలుంటే సర్దుబాటు చేసుకోవాలన్నారు. జనగామ మార్కెట్‌లో రైతులకు రూ.5లకు మధ్యాహ్న భోజనం అందించాలని కోరారు. అలాగే రైతుల విశ్రాంతికోసం అతిథిగృహం కూడా ఏర్పాటు చేయాలని, మార్కెట్‌కు వచ్చేరోడ్డును కూడా బాగుచేయడానికి సహకరిస్తానని కడియం శ్రీహరి తెలిపారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీ యంలో నిజాయితీగా ఉండటం కష్టం.. కానీ దానికి ప్రతిరూపం అవినీతి తెలియని వ్యక్తి కడియం శ్రీహరి అన్నారు. నేను చేర్యాల ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కడియం ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు గోదావరి జిలాలను ఇక్కడకు తీసుకవచ్చామన్నారు. కడియం శ్రీహరి సహకారంతోనే శివరాజ్‌ను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపికచేసినట్లు తెలిపారు. అందరి సహకారంతోనే ఈ కమిటీ ఏర్పాటుచేయడం జరిగిందని కొమ్మూరి తెలిపారు. ఈ మార్కెట్ కమిటీ రైతులకు అనుకూలంగా పనిచేసి రాష్ట్ర ప్రభుత్వంకు మంచి పేరుతేవాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవం



రఘునాథపల్లి, అక్టోబరు 21 ప్రభాతవార్త : రఘునాథపల్లి మండలకేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో అసువులు బాసి అమరులైన పోలీసులను గుర్తు చేసుకుంటూ జరిగిన పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌లోజరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా కలెక్టర్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి అమరులైన పోలీసులకు ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణలోపోలీస్ సేవలు కీలకమని వారిసేవలను జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఎండ, వాన, పగలు రాత్రి లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగలను పబ్బాలను త్యజించి పోలీసులు ప్రజల కోసం పనిచేయడం అభినందనీయం అనికొనియాడారు. విధి నిర్వహణలో అంతర్గత భద్రతను కాపాడే పనిలో ప్రజల కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి మరణించి పోలీసువారిని స్మరించుకోవడం మనకర్తవ్యం అన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేమని, ప్రతీ ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే అన్నారు. జిల్లాలో క్రైమ్‌రేట్ తగ్గించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రతీ ఒక్క పోలీస్ అధికారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్రనాయకన, జనగామ, వర్ధన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీలు పార్థసారతి, నర్సయ్య, భీంశర్మ, సీఐలు శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎస్ఐలు నరేష్‌యాదవ్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 2.25లక్షల ఎల్ఓసీలను అందజేసిన కొమ్మూరి



జనగామ టౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త : జనగామ జిల్లాకేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి రూ.2.25లోల విలువైన ఎల్ఓసీలను బాధితులకు అందచేశారు. ఈసందర్భంగా నర్మెట మండలం ఇప్పలగడ్డకు చెందిన బి.నారాయణకు రూ.1.50లక్షలు అందచేగా, అదే మండలంలోని సోలిపురం గ్రామానికిచెందిన టి.బాలరాజుకు రూ.75వేల విలువైన ఎల్ఓసిని అందచేశారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## కెపాసిటర్లతోనే విద్యుత్ ఆదా

**విద్యుత్‌శాఖ డీఈ రాంబాబు**

పాలకుర్తి, అక్టోబరు 21 ప్రభాతవార్త :



విద్యుత్ వాడకాన్ని వృధా చేయకుండా ఆదా చేయడంకోసం రైతులందరూ విద్యుత్ పంపుసెట్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని విద్యుత్‌శాఖ స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ డీఈ రాంబాబు రైతులకు సూచించారు. తెలంగాణ ఉత్తర విద్యుత్‌సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని శాతాపురంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించి రైతు లోనే శ్రీనివాస్ విద్యుత్ పంపు సెటికు కెపాసిటర్‌ను అమర్చారు. ఈసందర్భంగా పాలకుర్తి సెక్షన్ ఏడీఏ ఆవిరినేని రణధీర్‌రావుతో కలిసి డీఈ రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ పంపుసెట్‌కు కెపాసిటర్ అమర్చకముందు 10ఆమ్స్ ఉన్న విద్యుత్ కెపాసిటర్ అమర్చిన తరువాత 7ఆమ్స్‌కు తగ్గిందని తెలిపారు. ప్రతీ రైతు కెపాసిటర్లు అమర్చుకొని విద్యుత్ ఆదాకు సహకరించాలని సూచించారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే పొలంబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. పొలంబాటలో లూజ్ లైన్ల సమస్య పరిష్కారం , మిడిల్‌పోల్స్ వేయడం, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద సమస్యల పరిష్కరించడం జరుగుతుందన్నారు. భద్రత విషయాలపై రాజీపడవద్దని, సమస్యలు పరిష్కరించేటప్పుడు విద్యుత్‌సరఫరాపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ ప్రమాణాలను నివారించేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులను సంప్రదించి విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు. ఎలాంటి విద్యుత్ సమస్య ఉన్నా విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని, సొంత నిర్ణయాలతో ఇబ్బందులు పడకూడదని రైతులకు సూచించారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ రూరల్ ఏఈ బోయిని సత్తయ్య, చెన్నూరు గూడూరు లైన్ ఇన్‌స్పెక్టర్లు కాంతయ్య, రమేష్, లైన్‌మెన్‌లు వెంకన్న, సోమనాథం, బాలాజీ, ఏఎల్ఎంలు యాకూబ్, భిక్షపతితోపాటు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవం

జనగామ టౌన్ అక్టోబరు 21 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం ఏసీపీ పి.పార్థసారథి ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్కు నుంచి బ్యానర్ పట్టుకొని కొవ్వొత్తుల ర్యాలీని చౌరస్తా లోని పోలీసు అమరవీరుల స్థూపం వరకు చేరుకుని అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏసీపీ పార్థసారథి మాట్లాడుతూ విధి నిర్వహణలో అంతర్గత భద్రతను కాపాడే పనిలో ప్రజల కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి మరణించి పోలీసువారిని స్మరించుకోవడం మనకర్తవ్యం అన్నారు. కార్యక్రమంలో జనగామ సీఐ దామోదర్‌రెడ్డి, నర్మెట సీఐ అబ్బయ్య, రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్‌సీఐ వేణు, ఎస్ఐలు హమీద్, రాజేష్, చెన్నకేశవులు, మాచర్ల శ్వేత, ఎ.శ్వేత, నరేష్, నగేష్, నవీన్, ఇతర పోలీసు సిబ్బంది, జనగామ పట్టణ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం

# అధ్యక్ష కార్యదర్శులను సన్మానించిన కబడ్డీ అసోసియేషన్ చైర్మన్

*నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్ఆర్ యూనివర్శిటీ వరంగల్,వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సిటిజన్స్ క్లబ్ నర్సంపేట యందు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్‌జిఎఫ్ఐ సెక్రెటరీ సోనబోయిన సారంగపాణి వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్య, వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి బానోతు దేవిలాల్ మరియు నర్సంపేట డివిజన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘంతో కలిసి నూతనంగా ఏర్పడిన వరంగల్ జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం



అధ్యక్షులు నాడెం సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి యాట రవికుమార్ ముదిరాజ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన వరంగల్ జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి వారికి అభినందనలు తెలుపుతూ క్రమశిక్షణతో ప్రభుత్వ మరియు ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు కలిసిమెలిసి వరంగల్ జిల్లాలో వ్యాయామ విద్య అభివృద్ధి కొరకు క్రీడలు మరియు క్రీడాకారుల అభివృద్ధి కొరకు ఈ యొక్క అసోసియేషన్ పని చేయాలని సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సలహాల సూచనలు తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు పరికి ప్రశాంత్, క్రీడా కార్యదర్శిలు ఈక కృష్ణ, వజ్జ రాజేష్, ఉడుతల శ్రీకాంత్ ముదిరాజ్, ఉరుసుల శేఖర్ యాదవ్, వెంకటరత్నం, నరసింహారా ములు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## పోలీసుల త్యాగాలు మరువలేనివి

**-ఏసీపీ కిరణ్‌కుమార్**

*నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగం మరువలేనిదని స్థానిక ఏసీపీ కిరణ్‌కుమార్ అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని సోమవార సాయంత్రం పట్టణంలో కొవ్వత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి అమరవీరుల స్థూపం వరకు ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎంతో మంది పోలీసులు అమరుల య్యారని వారి త్యాగాలు వెలకట్టలేనివన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులతో ప్రజలు సత్సంబంధాలు కొనసాగించాలని అన్నారు. ఈ ర్యాలీలో సీఐలు రమణమూర్తి, సాయిరమణ, స్థానిక ఎస్ఐ రవికుమార్, సబ్ డివిజన్‌లోని పోలీస్ సిబ్బంది, పలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**-రాష్ట్ర అధ్యక్షులు గుంపల్లి మునీశ్వర్**

*నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త*




ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి అని రాష్ట్ర అధ్యక్షులు గుంపల్లి మునీశ్వర్ అన్నారు. స్థానిక నర్సంపేట పట్టణం యందు సోమవారం సివిల్ సప్లై హమాలీ యూనియన్ గోదాం ప్రాంగణం యందు హమాలి కార్మికులు పాల్గొనగా ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపల్లి మునీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి కార్మికుడు ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాలు గ్రామ గ్రామాన రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సోదరులు పాల్గొని రంగులతో ఉత్సాహంతో జయప్రదం చేయాలని కోరారు. ఏఐటియూసీ అనుబంధ రంగాలలో పనిచేయు హమాలీ మరియు భవన నిర్మాణ కార్మికులు ఆశా వర్కర్లు అంగన్వాడీ మధ్యాహ్న భోజన కార్మికులు పలు రకాల కార్మికులందరికీ పిలుపునిచ్చారు. తెలంగాణ సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర హమాలీ కార్మికులు ఎంఎల్ఎస్ గోదాముల ముందు జెండాలతో కలర్లు వేసుకొని తోరణాలు కట్టి జెండాలు ఎత్తి సమావేశాలు జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్మికుల కార్యదర్శి అక్కపెల్లి రమేష్, కే. నర్సింగం, కే. మల్లయ్య, ఎం. మహేందర్, ఎం. రవి, జి. కుమారస్వామి, కిషోర్, వీరస్వామి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

*దుగ్గొండి, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



మండలంలోని గిర్నిబావి గ్రామానికి చెందిన చెల్పూరి లక్ష్మీ అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం మృతురాలి కుటుంబాన్ని కుమారుడు చెల్పూరి రమేష్‌ను నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గిర్నిబావి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పెండ్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం రూ. రెండువేల ఆర్థిక సహాయం అందించారు. మాజీ ఎంపిటిసి అనుముల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ కూస సమత- రాజు, మాజీ ఉపసర్పంచ్ బుడిగొండ సతీష్, కార్యకర్తలు పెంతల రమేష్, కొక్కరకొండ అంజనేయులు, అంగత నాగరాజు, గోనె గంగాధర్, రాస చేరాలు, యార నర్సింహారెడ్డి, అనుముల మల్లారెడ్డి, కొనకటి నాగరాజు, కొమ్మాలు, నరిగె మల్లయ్య, ముస్కు రాజు, సాంబయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక

*నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ని నర్సంపేట పట్టణ కేంద్రంలోని సిటిజన్ క్లబ్‌లో రాష్ట్ర అధ్యక్షులు పి. వేణు అధ్యక్షతన సోమవారం జనరల్ కౌన్సిల్ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య నూతన కార్యవర్గం రాష్ట్ర అధ్యక్షులు పి. వేణు(హైదరాబాద్), ఉపాధ్యక్షులు ఇట్టబోయిన రవి(వరంగల్), ప్రధాన కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం(మహబూబాబాద్), సహాయ కార్యదర్శి జక్కం కొండలరావు(భద్రాద్రి కొత్తగూడెం), కోశాధికారి ఎస్. కుమారస్వామి(యాదాద్రి భువనగిరి) కార్యవర్గ సభ్యులు గుర్రం అజయ్, చారి, హరీష్, ఎల్. తారాచంద్, మహబూబాబాద్ స్వప్న, హైదరాబాద్ కో ఆప్షన్ అనంతరం గతంలో నిర్వహించిన సాంస్కృతిక ఉద్యమ కళారూపాల ఉద్యమ రిపోర్టును సమీక్షించుకొని భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను రూపొందించుకొని తీర్మానాలు చేశారు.

## పోలీస్‌స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటిన వనప్రేమికుడు

*నెక్కొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. మహేందర్ వారిచే పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వన ప్రేమికుడు జాతీయ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య బహుగుణ మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ ఎం. మహేందర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వాహణలో అసులువు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని స్మరించుకొని ఘన నివాళ్లర్పించారు. కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణఖు సామాజిక సేవగా కొన్ని సంవత్సరాల నుండి తన వంతు ఓపిక స్వయం కృషి పట్టుదలతో కొన్ని వేల మొక్కలు నాటడం సంరక్షణ చేసి చెట్లను పెంచడం మహా అద్భుతం. ఇతను సేవ దేశానికి ఆదర్శనీయమని కొనియాడారు. నల్లగొండ సమ్మయ్యను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బి. మోహన్‌నాయక్, హోంగార్డు ఎన్. నాగేశ్వరరావు, పాల్గొన్నారు.



## బుద్దాదిత్య మెహంతిపై చర్యలు తీసుకోవాలి

**-ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు జయ్యారపు అఖిల్**

*నర్సంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



బుద్దాదిత్య మెహంతిపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు జయ్యారపు అఖిల అన్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీపై హత్య బెదిరింపులు చేసిన బుద్ధదిత్య మేహంతిపై నేడు నర్సంపేట పట్టణలోని పోస్టేషన్‌లో ఫిర్యాదు చేసి అతనిపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు జయ్యారపు అఖిల్ కోరారు. ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అద్యక్షులు బేతి భరత్, పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు వనపర్తి శోభన్‌కుమార్, నాయకులు విజేందర్‌రెడ్డి, మల్లయ్య, పాల్గొన్నారు.

## న్యాస్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలి

*చెన్నారావుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త*

వచ్చే డిసెంబర్‌లో నిర్వహించబోయే న్యాస్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉంద్రాతి సుజన్ తేజా అన్నారు. మండలంలోని జల్లి, అమీనాబాద్ కస్తూర్బాగురుకులం, ఎంఆర్‌సి కార్యాలయాన్ని సోమవారం సందర్శించారు. ఆయా పాఠశాలల్లో రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మెట్-1 పరీక్షలో ప్రతి విద్యార్థి హాజరుకావాలన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించాలన్నారు. హాజరుశాతాన్ని పెంచడంతో పాటు విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలన్నారు. అలాగే మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో బైరి సరళ, ప్రధానోపాధ్యాయులు జగన్మోహన్, నాగేంద్రచారి, జ్యోతి, ఈర్య, కుమారస్వామి, రవి, యశోద, తేజస్విని, ఎంఆర్‌సి సిబ్బంది అశోక్, స్వప్న, పిఆర్‌పిలు సంపత్, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# పొరపాట్లకు తావు లేకుండా ప్రజల సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-ఆశా కార్యకర్తల దినచర్య పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



పొరపాట్లకు తావులేకుండా ప్రజల సమగ్ర సమాచారం నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆశా కార్యకర్తలను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో కుటుంబ సంక్షేమ శాఖ రూపొందించిన ఆశా కార్యకర్తల దిన చర్యల రికార్డు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రతి ఆశా కార్యకర్తకు ఈ రికార్డ్ అందిస్తామని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నమోదులు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఎలాంటి తప్పులకు తావులేకుండా వ్యక్తుల సమగ్ర సమాచారం నమోదు చేయాలని సూచించారు. ఈ పుస్తకంలో ఆశా కార్యకర్తలకు ప్రతి రోజు చేసే పనులను సులభతరం చేస్తుందని, సమగ్రమైన పుస్తకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవల పరిపాలన మరింత సమర్థవంతంగా నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు రోజువారి నమోదులు చేయాలని సూచించారు. వైద్యాధికారులు నమోదులు తనిఖీ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రతి వ్యక్తి యొక్క ఆరోగ్య కార్యక్రమాల వివరాలు నమోదు చేయడం వల్ల వైద్య సేవలు సులభంగా అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా ఎప్పటికప్పుడు నాణ్యమైన సేవలు అందించడానికి రికార్డు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఆర్డిఓ మంగిలాల్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# విద్యార్థులు పట్టుదలతో స్వయంకృషితో ఎదగాలి

**-భయం లేకుండా పరీక్షలను రాయాలి**

**-డిసిఈబి సెక్రటరీ ఒంటెరు చంద్రశేఖర్**

గణపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



విద్యార్థులు పట్టుదలతో స్వయంకృషితో ఎదగాలని డిసిఈబి సెక్రటరీ ఒంటెరు చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్ఏ1 పరీక్షల సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్, కస్తూర్బా గాంధీ విద్యాలయం, మోడల్ స్కూల్‌ను చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో స్వయంకృషితో ఎదగాలని పరీక్షలంటే భయం విడనాడి విజ్ఞానాన్ని పెంచుకొని ఉత్తీర్ణత శాతం పెంచుకునే విధంగా విద్యార్థులు ప్రణాళికను ఏర్పాటు చేసుకొని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన అన్నారు. ఎస్ఏ-1 పరీక్షలను జిల్లాలో ప్రధానోపాధ్యాయులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎలాంటి ఆటంకాలు అవకతవకలు జరుగకుండా చూసుకోవాలని అన్నారు. నవంబర్ 2న ప్రశ్న పత్రాలను మూల్యాంకనం చేయాలని నవంబర్ ఐదున విద్యార్థుల మార్కులను ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేయాలని నవంబర్ 16న తల్లిదండ్రుల టీచర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు వచ్చిన మార్కుల ఆధారంగా వారి ప్రతిభను గుర్తించి ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేయాలని వారు ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి ఊరగొండ ఉప్పలయ్య డిసిఇబి అసిస్టెంట్ కార్యదర్శి శనిగరపు భద్రయ్యలు ఉన్నారు.

# ప్రజల ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ప్రజల ఫిర్యాదులకు ప్రాధ్యానత ఇచ్చి, చట్ట ప్రకారం పరిష్కారానికి చొరవ చూపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని, పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో 15 ఫిర్యాదులు అందగా ఫిర్యాదు దారుల ఆర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా తెలియపరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి కిరణ్ ఖరే పోలీసు అధికారులను ఆదేశించారు.

# జిల్లా సమన్వయ అధికారిగా లాలు

**-గురుకులాల సిబ్బంది ఆధ్వర్యంలో ఘన సన్మానం**

కాటారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

తెలంగాణ గిరిజన సంక్షేమ కళాశాల బాలుర కాటారం ప్రిన్సిపాల్ బి.లాలు గిరిజన గురుకులాల కార్యదర్శి ఆదేశాల మేరకు గురుకులాల పర్యవేక్షణ సౌలభ్యం కొరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమన్వయ అధికారి(డిసిఓ)గా నియమితులైన సందర్భంగా తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ కళశాల బాలుర కాటారం బోధన, బోధనేతర సిబ్బంది, స్థానిక బాలికల కళశాల బోధన సిబ్బంది ఆధ్వర్యంలో వారికి సోమవారం పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక బాలుర కళశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, బలరాములు, వెంకటయ్య, రజనీకాంత్, వేల్పుల సంపత్, కే.రాజయ్య, పీడి మహేందర్, పిఈటి మంతెన శ్రీనివాస్, కోచ్ వెంకట్, అధ్యాపక, ఉపాధ్యాయ బోధన సిబ్బంది, భోధనేతర సిబ్బంది జక్కు వీరయ్య, గట్టు రవీందర్, అల్లం మల్లయ్య, పెండ్యాల సత్యనారాయణ, బీసుల శ్రీనివాస్, బాలికల కళశాల ప్రిన్సిపాల్ ఎన్.నాగలక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ యం.సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కె.కల్పనతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# రక్తదాతలు ప్రాణదాతలతో సమానం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



రక్తదాతలు ప్రాణదాతలతో సమానమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (పోలీసు ప్లాగ్ డే) పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సహకారంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా కలెక్టర్, ఎస్పి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే రక్తదానం చేశారు. అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ...అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. అలాగే ప్రజలకు అన్ని వేళలా తోడుగా ఉంటూ పోలీసులు తమ ఉద్యోగాలు చేస్తున్నారని,పోలీస్ వృత్తి అనేక వత్తిళ్లతో కూడుకున్నదని,పోలీసులు తమ వృత్తి ధర్మం కోసం తమ కుటుంబాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్నారని కొనియాడారు. కొందరు పోలీసులు తమ కర్తవ్య నిర్వహణలో తమ ప్రాణాలు కోల్పోవడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ...అమరవీరుల త్యాగానికి గుర్తుగా రక్తదాన శిబిర కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న ఓ ప్రాణాన్ని కాపాడవచ్చని తెలియజేశారు. ప్రతి వ్యక్తి రక్తదానం చేసే గుణాన్ని ఏర్పరచుకోవాలన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ఎస్పి కిరణ్ ఖరే సర్టిఫికెట్లను అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో 150 యువత, పోలీసులు, వివిధ వర్గాల ప్రజలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి బోనాల కిషన్, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు డాక్టర్ కిరణ్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ప్రజలు, యువత పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పోరేషన్ ఈడిగా టి.వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్సీ కార్పొరేషన్ కార్య నిర్వాహక అధికారి (ఈడి) గా టి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు.

# జేఎంఈటిలకు ప్రమోషన్స్‌కు మోక్షం ఎప్పుడూ..!

**-సిఐటీయు బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య**

భూపాలపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త



2016లో అపాయింట్ అయిన జేఎంఈటిలకు వారి యొక్క ట్రైనింగ్ పీరియడ్ ముగిసిన ఇప్పటికీ కూడా ఓవర్మెన్ ప్రమోషన్‌లు ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని వెంటనే ప్రమోషన్‌లు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటీయుగా డిమాండ్ చేస్తున్న భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య సోమవారం ప్రకటించారు. సంస్థలో ఓవర్‌మెన్ ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని నింపకుండా ఇంకా జెఎంఈటీలు గానే పని చేస్తుండడంతో ఒకరోజు ఓవర్మెన్‌గా వెళ్లడం జరుగుతుందని అదే ప్రమోషన్ ఇచ్చినట్లయితే ఓవర్మెన్‌గా ఒకే పనికి వెళ్తామని సంస్థకు సైతం కొత్తవారు వస్తుండడంతో వారికి మార్గదర్శకులుగా కూడా పని చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. సమయానికి వచ్చే ప్రమోషన్‌లు ఇవ్వకుండా ఆలస్యం చేయడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని, భవిష్యత్‌లో సైతం వాళ్ల పీరియడ్ ముగియగానే ఓవర్‌మెన్‌లకు ప్రమోషన్ ఇవ్వాలని, ఇలాంటి విషయాలపై గెలిచిన సంఘాలు స్ట్రక్చర్ సమావేశాలను ఉపయోగించుకోవాల్సి ఉండగా వాటిపై దృష్టి పెట్టడం లేదన్నారు. వెంటనే స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించి పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## అమరుల యాదిలో సంస్మరణ దినోత్సవం : ఎస్సై రమేష్ బాబు

*నెల్లికుదురు, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



పోలీసు అమరుల యాదిలో ప్రతిసంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించుకుంటున్నట్లు స్దానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపారు. ఆదివారం అమరుల సంస్మరణ దినొత్సవంను పురస్కరించుకుని స్దానిక అంబేడ్కర్ సెంటర్ నుండి పోలీస్‌స్టేషన్ వరకు పోలీసులు, నాయకులు, యువకులతో కలిసి క్రొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...1959 అక్టోబర్ 21న మంది పోలీసుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండా, చైనా రక్షణ బలగాలు సీయాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో పోలీసుల బలగాలు దీటుగా ఎదురొడ్డి నిలిచిన పోరాటంలో పదిమంది భారత జవాన్లు ప్రాణాలు కొల్పోయారు, నాటినుండి విధినిర్వాహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీసు అమరుల సంస్మరణ దినొత్సవం నిర్వహిస్తామన్నారు. స్దానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేయాలని వినతి

*నర్సింహులపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కోరుతూ బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో స్దానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యుటీ తహశీల్దార్ సంజీవకు బిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు మైదం దేవేందర్ నేతృత్వంలో సోమవారం వినతి అందచేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...ఎన్నికలప్పుడు కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఎకరం ఒక్కంటికి రూ.7500ల చొప్పున రెండు పంటలకు కలిపి రూ.15వేలు ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి 9నెలలౌతున్న రైతులకు వానకాలం పంటకు రైతు బంధు ఇవ్వకుండా దాటవేత దోరణి ప్రదర్శిస్తుందన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం రైతులను మోసం చేయకుండా వెంటనే రైతు బంధు నిదులు రైతుల ఖాతల్లో జమచేయాలని, లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు బండి రమేష్, సత్తిరెడ్డి, లింగారెడ్డి, సర్వర్ పాష, గుజి వీరస్వామి, రమేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఖాలు నాయక్, నవీన్, అంకం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాధాలపై అప్రమత్తంగా ఉండాలి

*చిన్నగూడూరు, అక్టోబర్21, ప్రభాతవార్త*

విద్యుత్ ప్రమాదాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల్ అన్నారు. సోమవారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేధికలో వారు మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల పలు సూచనలు చేశారు. విద్యుత్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యుత్ సమస్యల పట్ల వినతిపత్రం అందజేశారు. రమేష్ చరందాస్ రామారావు, నరేష్, మధుసూదన్, నవ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఓబిసి మండల అధ్యక్షునిగా హరికృష్ణ

*ఇనుగుర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



పిసిసి అధ్యక్షులు మహేష్‌గౌడ్ ఆదేశాల మేరకు మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన మర్ద హరికృష్ణను ఓబిసి మండల అద్యక్షునిగా నియమకం చేసినట్లు జిల్లా అధ్యక్షులు మేఖల వీరన్న ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ....కాంగ్రేస్ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి నా నియమకానికి సహోకరించిన జిల్లా అద్యక్షులు మేఖల వీరన్న, వివిధ గ్రామాల గ్రామపార్టీ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాలమహానాడు గోడపత్రిక ఆవిష్కరణ

*ఇనుగుర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త*



ఈ నెల 25నుండి భద్రాచలం నుండి హైద్రాబాద్ వరకు జరిగే మాలమహానాడు పాదయాత్రకు సంబంధించిన గోడ పత్రికను మండల అద్యక్షులు నాగేల్లి సుదీర్ అద్యక్షతన జాతీయ ప్రధాన కార్యదర్శి అశోధ బాస్కర్ చేతుల మీదుగా ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించే మాలల పాదయాత్ర, బహిరంగ సభకు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్, కారం ప్రశాంత్, మండల ఉపాద్యక్షులు బేతుమల్ల మనోజ్, పప్పుల అంజి, దార్ల రాంమ్మూర్తి, బేతుమల్ల చంద్రయ్యా, యనమల దర్గయ్యా, పప్పుల వెంకన్న, సాయిలు, బిక్షం, రమేష్ పాల్గొన్నారు.

## ఎస్సి,ఎస్టి,బి వెల్ఫేర్ కమిటీ అధ్యక్షునిగా ఆనంద్

**-13వ సారి ఆనంద్ ఏకగ్రీవ ఎన్నిక**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్21, ప్రభాతవార్త:*




జీవిత భీమా సంస్థలో ఎస్సి, ఎస్టి, బి వెల్ఫేర్ కమిటీ అధ్యక్షునిగా 13వ సారి ఏకగ్రీవంగా పి.ఆనంద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక జీవిత భీమా సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బ్రాంచ్ నూతన కమిటీని డివిజనల్ ప్రసిడెంట్ లక్ష్మినారాయణ, సెక్రటరీ కిషన్‌నాయక్‌లు హాజరు కాగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వారి సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో బ్రాంచ్ గౌరవ అధ్యక్షునిగా మాంజ్యాజినాయక్, సెక్రటరీగా బానోతన శంకర్, ఉపాధ్యక్షునిగా గుగులోతు చంద్రిక నారి, వైస్ సెక్రటరీగా దాసరి రవి, కోశాధికారిగా మల్లయ్య, ఈసి సభ్యులుగా మోహన్, హరి, వేరల్, మారుతి, శంకర్ లను ఎన్నుకున్నారు. బ్రాంచ్‌లో ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా అన్నా అంటే నేనున్నా అంటూ వచ్చి సమస్యను పరిష్కరించారని, సంఘం బలోపేతానికి ఎనలేని కృషిచేశారని ఇట్టి సేవలను గుర్తించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## ఘనంగా రాష్ట్రీయ ఆజాద్ హింద్ ఫౌజ్ దివాస్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్21, ప్రభాతవార్త:*




నేతాజి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం 81వ రాష్ట్రీయ ఆజాద్ హింద్ ఫౌజ్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మాలోతు రవీందర్ చౌకిదార్ జెండా ఆవిష్కరించారు. అనంతరం నేతాజి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేతాజి సేవా సమితి అధ్యక్షుడు కందుల నాగరాజు, లక్ష్మణ్, వివేక్, రోహిత్, గంగాధర్, లక్ష్మినారాయణ, రామకృష్ణ, శోభన్‌బాబు, వెంకటేష్, శ్రీనివాస్, రఘు, సత్యనారాయణ, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రణాళికబద్ధంగా ఓటర్ సవరణ చేపట్టాలి

**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి**

*మహబూబాబాద్, అక్టోబర్21, ప్రభాతవార్త:*



ప్రణాళికబద్ధంగా ఓటింగ్ జాబితా సవరణ చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ 2024-25సంబందించి ప్రణాళికబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు నమోదు ధరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని కలెక్టర్‌లను ఆదేశించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6లోపు నమోదు చేయాలన్నారు. ఓటరుజాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ఏ ఒక్కరిని వదల కుండా ఓటుహక్కు కల్పించాలని అన్నారు. డిసెంబర్ 26వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటరుజాబితా ప్రచురించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సహకారంతో డ్రైడే నిర్వహించాలి

**-సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్**

*మహబూబాబాద్, అక్టోబర్21, ప్రభాతవార్త:*



మున్సిపల్ సిబ్బంది సహకారంతో డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఇందిరానగర్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిపి, షుగర్ మందులను సమయానికి అందజేయాలన్నారు. పెద్దవయస్సు ఉన్న వారికి ఇంటి వద్దకు వెళ్లి మాత్రలు అందజేయాలన్నారు. డ్రైడేను పాటించి తిమోపాస్ చల్లించడం ద్వారా వ్యాదులకు దూరంగా ఉండవచ్చన్నారు. మందులు అందుబాటులో లేకుంటే డ్రగ్‌స్టోర్ నుండి తెప్పించుకోవాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాదులను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాలు మంగమ్మ, మాధవి, మమత, విజయ, కళావతి, విజయ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిది

**-బయ్యారం సిఐ రవికుమార్**

*బయ్యారం, అక్టోబర్21, ప్రభాతవార్త:*



పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని బయ్యారం సిఐ రవికుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన సంస్మరణ దినోత్సవంలో పాల్గొని అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఆయన వెంట బయ్యారం ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# గిరిజన చట్టాల జోలికి రావద్దు

**గూడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

ఎజెన్సీ ప్రాంతాల్లో అమలవుతున్న గిరిజన చట్టాల జోలికి ఎవరు రావద్దని, ఆదివాసీ చట్టాలను ఎవరు హేళన చేసినా సహించబోమని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఈసం సుధాకర్, పడిగె నాగేశ్వర్‌రావులు అన్నారు. వారు సోమవారం గూడూరు తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన అనంతరం మాట్లాడుతూ ఆదివాసీ చట్టాలకు వ్యతిరేకంగా మాట్లాడిన గిరిజనేతర వ్యక్తులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని వినతిపత్రంలో డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఆదివాసీ ప్రజలు కూడా ఎజెన్సీ చట్టాల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. గూడూరులో 1/70కి విరుద్ధంగా జరుపుతున్న నిర్మాణాలను నిలిపివేయాలన్నారు. ఎజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి వ్యవసాయ భూములను వెంచర్లు చేసి అక్రమంగా విక్రయిస్తూ కోట్లు గడిస్తున్న వారు 1/70ని రద్దు చేయాలని డిమాండ్



చేయడం సిగ్గుచేటన్నారు. గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోకుంటే ఆందోళనలకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య, కన్వీనర్ కొట్టెం ముఖర్జీ, తాటి సునిల్, ఎల్ కిరణ్, వజ్ర, మంగయ్య, సమ్మయ్య, మల్లేష్, సురేందర్, స్వామి, శ్రీను, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# రేపల్లెవాడ పాఠశాలలో కొమురంభీం వర్ధంతి

**గంగారం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని రేపల్లెవాడ గిరిజన పాఠశాలలో సోమవారం మన్నెం వీరుడు కొమురంభీం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొమురంభీం ఆశయాలు కొనసాగించే దిశగా ఉద్యమాలు చేయవలసిన అవసరం ఉందని హెచ్ఎం ముడిగ రాంచందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జెజ్జరి వెంకటేశ్వర్లు, చుంచ రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సహృదయ అనాథ ఆశ్రమానికి గొర్రె మార్త



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

మండలంలోని ఇంద్రనగర్ గ్రామానికి చెందిన గొర్రె మార్థ అన్ని ఉన్నా అనాథ అనే శీర్షికతో పత్రికల్లో ప్రచురణము కాగా బస్టాండులో ఒంటరిగా ఉన్నా మర్త అనే శీర్షికతో గ్రామములోని ప్రముఖులు అప్పటి ఎసిపి శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్, ఎస్సై జే.పరమేష్, గ్రామస్థులు అంబాల రాజు ఆధ్వర్యంలో వృద్ధురాలు అయిన గొర్రె మార్థకు చందాలు వేసుకొని ప్రత్యేకంగా ఓ గదిని ఏర్పాటు చేసి అప్పటినుండి కావలసిన వస్తువులు సమకూర్చి మార్త పేరు మీద పోలీసుల ఆధ్వర్యంలో కొంత నగదు ముల్కనూర్ ఎస్బిఐలో ఫిక్స్ డిపార్ట్ చేసి ఉన్నారు. ప్రస్తుతము ఆమెను చూసేవారు లేక తీవ్ర అనారోగ్యం పాలవడంతో ఇంద్ర నగర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘా అధ్యక్షులు సందెలా నరేష్, నాయకులు అంబాల రాజు, కడారి సురేందర్, బొంకూరి సుమిత్, అంబాల జయంతన, కార్యదర్శి గంబేట స్వామి, కృష్ణకర్, భూమిరెడ్డి, గజ్జి సాంబమూర్తి, కడారి దాసు తదితర గ్రామస్తులు సహాయాంతో సహృదయ అనాథాశ్రమంకు నిర్వాహారాలు అయిన యాకూబ్‌తో కలిపి పంపించినట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

# మనం చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానం

**ప్రభాతవార్త- సుబేదారి:**

మనం చేసే రక్తదానం అది ఆపదలో ఉన్న ఓ వ్యక్తికి ప్రాణదానంలా నిలుస్తుందని కానిస్టేబుల్ సీనియర్ వాలిబాల్ క్రీడాకారుడు యాదిరెడ్డి అన్నారు. సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసి పోలీసు అమరవీరులకు నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనం చేసే ఒక మంచి పని ద్వారా నలుగురు ప్రయోజనం పొందాలని సమాజంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారుడు యాదిరెడ్డిని అభినందిచారు.



# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**కేసముద్రం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**




పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలైన వారికి ఎస్ఐ మురళీధర్‌రాజు, గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొట్టు రమేష్‌ల చేతుల మీదుగా బహుమతులు అందజేసారు. పోలీసుల త్యాగాల స్ఫూర్తితో ప్రతిఒక్కరు భాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులు డయల్ 100, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుజాత, వైస్ ప్రిన్సిపాల్ సునిత, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్, పేరెంట్ కమిటీ సభ్యులు లచ్చిరాం, రవి, విమెన్ ప్రొటెక్షన్ సెల్ వాణి, సంధ్య, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రంగాపురంలో క్రికెట్ క్రీడలు

**కేసముద్రం, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



మండలంలోని రంగాపురం గ్రామంలో నాయక్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ మేరకు సోమవారం విజేతలకు బహుమతులు అందజేసారు. ప్రథమస్థానంలో నిలిచిన కేసముద్రం టీం, రెండవ స్థానంలో నిలిచిన రంగాపురం నాయక్ టీంలకు నగదు బహుమతులను డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి చేతుల మీదిగా అందజేసారు. ముదిగిరి సాంయ్య, అజ్మీర సురేష్‌లు బహుమతులను స్పాన్సర్ చేసారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి మహేందర్, తరాల వీరేష్, కుమారసమ్మఇ, కాముని కుమారస్వామి, భూక్య మాలు, తరుణ్, వీరన్న, సురేష్, సందీప్ పాల్గొన్నారు.




# వాకర్స్ అసోసియేషన్ కొవ్వొత్తుల ర్యాలీ

**గూడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి గూడూరులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఈ ర్యాలీ నిర్వహించిన పోలీసు అమరులకు నివాళులర్పించారు. విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసులకు జోహార్లు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య బాలునాయక్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, బత్తుల శ్రీను, మాజీ వైస్ ఎంపిపి ఆరె వీరన్నలతో పాటు అసోసియేషన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# గ్రామాల్లో విద్యుత్‌శాఖ రైతు పొలం బాట



**గూడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని కొల్లాపూర్, దామరవంచ గ్రామాల్లో సోమవారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో రైతు పొలంబాట కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగం విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డిఇ విజయ్ వివరించారు. మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని, ఎర్తింగ్ వైర్లు ఏర్పాటు చేసుకోవాలని, ఆటో స్టార్టర్లను తొలిగించాలని కోరారు. గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగ పరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ కవిత, ఎఇ ప్రణీత్, సిబ్బంది పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత



**గూడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

ఇటీవల తమ మొబైల్‌ఫోన్లు పోగొట్టుకున్న మండలంలోని గూడూరు, అయోధ్యాపుం గ్రామాలకు చెందిన రేవంత్, లక్ష్మీనారాయణ, సరోజ, రాంధన్‌లకు వారి సెల్‌ఫోన్లను తిరిగి గూడూరు పోలీసులు సోమవారం అప్పగించారు. తమ మొబైల్స్ పోగొట్టుకున్నట్లు వీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిఇఐఆర్ టెక్నాలజీ సహకారంతో విచారణ జరిపి మొబైల్ ఫోన్లు గుర్తించినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. దొరికిన మొబైల్‌ఫోన్లను తిరిగి వాటి యజమానులకు సోమవారం అప్పగించినట్లు ఆయన తెలిపారు. మొబైల్స్‌ను గుర్తించడంలో కృషి చేసిన కానిస్టేబుల్ సుమలతను ఎస్ఐ అభినందించారు.

## రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం...

ప్రతి బస్తా కొనుగోలు చేస్తాం.. పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కొండ సురేఖ



హన్మకొండ బ్యూరో జిల్లా, ప్రభాతవార్త :
రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ తెలిపారు. వరంగల్‌లోని ఏనుమాముల మార్కెట్ యార్డ్‌లో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండాసురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే రెండవ అతి పెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని దేశంలోనే మొదటగా ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని దృఢంగా నమ్మి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, గిట్టుబాటు ధర, సబ్సిడీ మీద విత్తనాల పంపిణీ, ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావడం వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకొచ్చి గరిష్ట ధరను పొందాలని మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఎనుమాముల మార్కెట్‌కు వచ్చిన పత్తిబస్తాను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. తేమను దృష్టిలో ఉంచుకొని ధర నిర్ణయించడం జరుగుతున్నందున, తేమ వల్ల రైతులు నష్టపోకుండా పరిశీలించేందుకు కమిటీని వేయడం జరిగిందన్నారు. పత్తి విక్రయించిన మూడు రోజుల్లోనే సంబంధిత రైతు బ్యాంక్ అకౌంట్కు నేరుగా డబ్బులు జమవుతాయన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతులు సంక్షేమం కొరకు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రైతు రుణమాఫీ చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టరన సత్య శారద మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 27 కొనుగోలు కేంద్రాలను గుర్తించి మొదటి విడతలో 14 కేంద్రాలను వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ప్రారంభించుకుంటున్నామని, మిగిలిన నర్సంపేట నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాలను వారంలోగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సులోచన, పోశాల పద్మ, భోగి సువర్ణ, చింతకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సిసిఐ జనరల్ మేనేజర్ అర్జున్ దుబే, మార్కెటింగ్ శాఖ జెడి శ్రీనివాస్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, సురేఖ, కాటన్ కొనుగోలు అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మార్కెటింగ్‌శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి
ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, ఫిర్యాదులను యంత్రాంగం దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 35 దరఖాస్తులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదులను ప్రాధాన్యంగా తీసుకొని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును సమీక్షించడానికి ప్రత్యేకంగా ప్రతి కార్యాలయంలో అధికారికి బాధ్యత అప్పగించాలని సూచించారు. ప్రతి సోమవారం పిర్యాదుల దరఖాస్తులు పరిష్కారంపై పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందాలని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందజేసే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ఫిర్యాదులు వివిధ విభాగాలకు పంపించడం జరిగిందని, వాటిని పరిష్కరించడానికి నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క

డిజిటలైజేషన్ విద్య లక్ష్యంగా మౌరిటెక్ ఐటి సంస్థ
విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలి
పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. సీతక్క

వెంకటాపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. మౌరిటెక్ ఐటి సంస్థకు యొక్క సిఎస్ఆర్ నిధులతో 10 కంప్యూటర్లను కొనుగోలు చేసి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మౌరిటెక్ ఐటి సంస్థ ముందుకు పోతుందని ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు డిజిటలైజేషన్ విద్యను పెంపొందించేందుకు కంప్యూటర్లను అందుబాటులోకి తీసుకువచ్చి సమాజ సేవ చేస్తుందని ఆమె అన్నారు. సమాజ హితం కోసం పనిచేస్తున్న మౌరిటెక్ ఐటి సంస్థ మంత్రి సీతక్క అభినందించారు. విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. సమాజ హితం కోసం పాటుపడే వారికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని, మండల విద్యాశాఖాధికారి టి. ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు రాధిక, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వేల్పుగొండ రవీందర్, సీనియర్ ఉపాధ్యాయులు జనగాం బాబురావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల ప్రాణ రక్షణే పోలీసుల బాధ్యత




నర్సింహులపేట, ప్రభాతవార్త
ప్రజల ప్రాణ రక్షణే పోలీసుల బాధ్యత, కర్తవ్యమని స్థానిక ఎస్సై ఉరేష్ అన్నారు. సోమవారం పోలీసులు అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకుని నివాళ్ళర్పించి, మండల కేంద్రంలో విద్యార్థులచే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... శాంతి భద్రతల రక్షణలో పోలీసులు తమ ప్రాణాలను లెక్కచేయకుండ విధులు నిర్వహిస్తున్నారని, ప్రపంచమంతా నిద్రపోతున్నా సమయంలో మొల్కొని విధులు నిర్వహించేది ఒక్క పోలీసులు మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామ్మోహన్‌రావు, ఎండి ఖాజామియా, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం,
ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.
హన్మకొండ : హన్మకొండ టౌన్, ఖాజీపేట, దామెర,
ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364